క్లుప్తంగా

మంత్రులను కలిసిన నాయకులు



జనగామ: రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ లకావత్ ధన్వంతి, టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్ హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

కల్లు గీత సొసైటీలను పునరుద్ధరించాలి

పాలకుర్తి టౌన్: గత పాలకులు రద్దు చేసిన గీత కార్మికుల సొసైటీలను పునరుద్ధరించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నె వెంకట మల్లయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమ్మగాని నాగన్న గౌడ్, కమ్మగాని రమేష్ గౌడ్, మూల మహేష్‌గౌడ్, బసవగాని మహేందర్, వెంకటేష్, భాస్కర్, కొండయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.70 వేలు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని దుర్గామాత హుండీ ఆదాయం రూ.70 వేలు వచ్చినట్లు సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం హుండీ లెక్కింపు అనంతరం ఆయన మాట్లాడారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. బోడకుంటి మల్లయ్య, కోడూరి మహాత్మాచారి, దిడ్డిగ రమేష్, తమ్మిడి మహేందర్, గర్నెపెల్లి కేశయ్య, వెంకటాచారి, పూజారి యాదగిరి పాల్గొన్నారు.

మొక్కలను పెంచాలి

బచ్చన్నపేట: వన నర్సరీల్లో మొక్కలను పెంచాలని ఈజీఎస్ ఈసీ జగదీష్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇటుకాలపల్లిలో వనన ర్సరీని ఆయన పరిశీలించి మొక్కల నమోదు రికార్డును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

జనగామ రూరల్: ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలోపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్‌లో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యారపాక పర్శరాములు (46) ఈనెల 21వ తేదీన ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకి లభ్యం కాలేదు. కాగా, మంగళవారం గ్రామంలోని ఓ వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెంది కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కుక్కల దాడిలో లేగదూడ మృతి

బచ్చన్నపేట: ఊర కుక్కల దాడిలో లేగదూడ మృతి చెందిన సంఘటన మండలంలోని కొన్నె గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పిట్టల కేశవులు తన వ్యవసాయ బావి వద్ద ఆవు పాలు పితికి ఇంటికి వచ్చాడు. తిరిగి వెళ్లి చూసేసరికి ఊర కుక్కల దాడిలో లేగదూడ మృతిచెంది ఉంది. సంబంధిత అధికారులు ఊర కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

కొడకండ్ల: మండలంలోని రేగుల తండాకు చెందిన గుగులోత్ లక్‌పతికి చెందిన ఆవు విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందింది. బాధిత రైతు కథనం ప్రకారం.. తండా శివారులోని నల్లాల బావి వద్ద ఆవు గడ్డి మేస్తూ పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై రూ.60 వేల విలువ చేసే ఆవు మృతి చెందినట్లు తెలిపాడు. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: మండలంలోని దేవునిగుట్టలో ధరావత్ దీపక్ అనే యువకుడు మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ధరావత్ శ్రీనునాయక్ పరామర్శించి 25 కిలోల బియ్యంతోపాటు ఆర్థిక సాయం అందజేశారు. ధరావత్ సక్రు, శ్రీరాములు, బానోతు రమేష్,నర్సింహ్మ, రాజన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



వేడుకల్లో సర్పంచ్ విష్ణు తదితరులు



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న అతిథులు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ

స్టేషన్‌ఘన్‌పూర్: స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని మండలంలోని శివునిపల్లి బొడ్రాయి వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఇన్‌చార్జ్ సర్పంచ్ బూర్ల విష్ణు, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, గ్రామ పెద్దలు సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో చంద్రబోస్ పాత్ర ప్రత్యేకమైందన్నారు. దేశ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్య్రాలు కలుగాలని ఎంతగానో కృషి చేసిన గొప్ప నేతని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు సుభాష్‌చంద్రబోస్ అని అన్నారు. అదే విధంగా ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ, దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోస్ జయంతిని నిర్వహించారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

శివునిపల్లి గ్రామానికి చెందిన వేదవల్లి దయాకర్, చంద్రప్రకాష్ ఆర్థిక సహకారంతో 30 మంది పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిషాబి నా పీసేకా సంఘ్ అధ్యక్షుడు యంజాల ప్రభాకర్, ఆంధ్రబ్యాంకు రిటైర్డ్ మేనేజర్, రచయిత్రి నెల్లుట్ల రమాదేవి, యూపీఎస్ హెచ్‌ఎం లక్ష్మీప్రసాద్, వీటీ శ్రీనివాస్, ఎం.కిషోర్‌కుమార్, కె.శరత్ కుమార్, రడపాక ప్రదీప్, గోరంతల యాదగిరి, తోట సురేందర్, కొండ వేణు, రాకేష్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

జనగామ రూరల్: యువత క్రీడల్లో రాణించాలని సీఐ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్టెన్ పాఠశాల మైదానంలో సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హృతిక్ సాయి, గుంటుపల్లి సతీష్, అరవింద్, నవీన్, ఉదయ్ పాల్గొన్నారు.

దేవరుప్పుల: బ్రిటిష్ పాలకుల నుంచి దేశవిముక్తి కోసం సుభాష్ చంద్రబోస్ త్యాగం చిరస్మరణీయమని వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, ఉస్మానియా జేఏసీ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి అన్నారు. మంగళవారం సింగరాజుపల్లిలో అంబేడ్కర్, పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాపాక శ్రీశైలం, కొంగరి రాములు, సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కురుమ యువత అన్ని రంగాల్లో రాణించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీరప్ప తదితరులు

జనగామ: కురుమ యువత అన్ని రంగాల్లో రాణించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. వడ్లకొండలో కురుమ యువజన సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం బీరప్ప మాట్లాడుతూ కురుమలు నీతి, నిజాయితీకి మారుపేరన్నారు. కురుమలు రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధిలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మోటే రాజు, రాష్ట్ర నాయకులు బాల్దె సిద్ధిలింగం, మోటే ఎల్లయ్య, గొరిగే యుగేందర్, గుత్తి కుషాకర్, గొరిగే రమేష్, కాసర్ల అశోక్, జూకంటి రాజు, మహేష్, మల్లేష్, కేమిడి రవి, చిన్నం శివ, రాసకొండ ఎల్లేష్, బోడ శ్రీను, కర్రె శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న భాగ్యలక్ష్మి తదితరులు

జనగామ: తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా శాఖ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా చైర్‌పర్సన్ గిరిబోయిన భాగ్యలక్ష్మి, ముఖ్యకార్య నిర్వహణ అధికారి అనిల్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు చింత విక్రమ్, డిప్యూటీ సీఈఓ వసంత, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కూచైన రాజు, సోమ నర్సయ్య, వేణుగోపాల్, రాజేంద్రప్రసాద్, రామచంద్ర, శ్యాం సుందర్, రమేష్, సత్యవాణి, మనోజ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



విద్యార్థులతో ఉపాధ్యాయులు

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటివారికి పాఠాలు బోధించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం మల్లికార్జున్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. క్రమశిక్షణతో చదివి పదో తరగతిలో మంచి ఫలితాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న విశాలాక్షి

జనగామ: వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్స్ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో ఓటుహక్కు ఉన్నప్పటికీ తిరిగి నమోదు చేసుకోవాలన్నారు. 2020 నవంబర్ 1వ తేదీ నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు మాత్రమే ఓటుహక్కుకు అర్హులని అన్నారు. ఓటుహక్కు నమోదు చేసుకునే సమయంలో ఓటరు ఐడీ, ఆధార్, అడ్రస్ ప్రూఫ్, పాస్‌పోర్టు సైజు ఫొటోతో 'హెచ్‌టీటీపీఎస్://సీఈవోతెలంగాణ.ఐఎన్‌సీ.ఇన్/హెచ్‌ఓఎంఈ.హెచ్‌టీఎంఎల్' వెబ్‌సైట్‌లో ఓటుహక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఆఫ్‌లైన్‌లో ఓటు హక్కు నమోదు చేసుకునే వారు ఫారం-18 ద్వారా తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు అవకాశం ఉందని, దీనిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

నర్మెట: పట్టభద్రులు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మహిపాల్ రెడ్డి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకున్నవారు సహితం తిరిగి ఫారం-18 ద్వారా తమపేరును టీఎస్ ఎంఎల్సీలో నమోదు చేసుకోవాలని, 2020 అక్టోబర్ 31 వరకు పట్టభద్రులైన వారందరూ అర్హులని తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గం ఖమ్మం-నల్లగొండ-వరంగల్‌కు చెంది స్థానికంగా సాధారణ ఓటు హక్కు కలిగిన వారై ఉండాలని ఫిబ్రవరి 6వ తేదీ లోగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

బచ్చన్నపేట: గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారందరూ ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్‌లో ఆమె మాట్లాడారు. డిగ్రీ పాస్ అయిన వారు, గతంలో ఓటు హక్కు కలిగిన వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభ



చిల్పూరు: మాట్లాడుతున్న స్నేహ



బచ్చన్నపేట: మాట్లాడుతున్న సర్పంచ్ సతీష్‌రెడ్డి

చిల్పూరు: గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని పరిష్కరించేందుకే గ్రామ సభ అని ఎంపీఓ మధుసూదన్ అన్నారు. మండలంలోని వంగాలపల్లిలో మంగళవారం సర్పంచ్ అరూరి ప్రణీతప్రదీప్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ముందుగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై పంచాయతీ కార్యదర్శి స్నేహ చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉంటే పంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని అన్నారు. ప్రణీతప్రదీప్ మాట్లాడుతూ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామాభివృద్ధికి కృషిచేస్తున్నానని, ఈ విషయంలో ప్రజలు అందించిన సహకారం మరువమని, అధికారంలో లేకున్నా అభివృద్ధి చేయించేందుకు ముందుంటానని అన్నారు. సమావేశంలో నాయకులు గైరాజు, చిట్యాల దయాకర్, భూక్య రవి, నాగేష్, మట్యాడ సునీల్, వినీత్‌కుమార్, కర్ణాకర్, ఐలయ్య, ప్రకాష్, సోమ కరుణ, రమేష్, సుధాకర్, అర్కాల భాగ్యలక్ష్మి, వాణి, సరిత, జ్యోస్న్న, చింత నిరీష పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పాటుపడాలి

బచ్చన్నపేట: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని కొడవటూర్ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఉప సర్పంచ్ అత్కూరి రమేష్, పంచాయతీ కార్యదర్శి రూపాచైతన్య, ఏఈఓ అజయ్, డాక్టర్ ఝాన్సీ, ఏఎన్‌ఎం సునంద, వీఓఏ శోభ, వాణి, అంగన్‌వాడీ టీచర్ ప్రేమలక్ష్మి, ఆశ వర్కర్ అనూష, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



పూజలో పాల్గొన్న ఈఓ లక్ష్మీప్రసన్న

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్తజనసందోహం నడుమ అష్టదళ పాద పద్మారాధన పూజను ఆలయ ఈఓ బాగం లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మాలతో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. సిబ్బంది రమేష్, వీరన్న, మల్లికార్జున్, లక్ష్మి, స్వరూప, కృష్ణ, మహేష్, హరిశంకర్, రాజేష్, విశాల్, శేఖర్, అజయ్, రాములు, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా వైద్యసిబ్బంది క్రీడా పోటీలు



క్రీడా పోటీల్లో వైద్యులు, సిబ్బంది

రఘునాథపల్లి: గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో మంగళవారం వైద్య సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహించారు. వైద్యులు, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు ఉల్లాసంగా, ఉత్సాహంగా వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి కమల్‌హసన్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహించామన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ దివ్య, రాధిక, ఫార్మసిస్ట్ మమత, స్టాఫ్ నర్స్ రత్నకుమారి, సూపర్‌వైజర్లు ఝాన్సీరాణి, సులోచన, విష్ణువర్ధన్‌రెడ్డి, పాండారి పాల్గొన్నారు.

క్రీడల నిర్వహణకు విరాళం



విరాళం అందజేస్తున్న నాయకులు

చిల్పూరు: పాఠశాలలో క్రీడాపోటీలు నిర్వహించేందుకు బీఆర్‌ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకుడు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి ఉపాధ్యాయులకు రూ. 5వేల విరాళాన్ని మంగళవారం అందజేశారు. మండలంలోని శ్రీపతిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 26 రిపబ్లిక్ డేను పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడా పోటీలను రాకేష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు రంగు హరీష్ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసేందుకు విరాళం అందజేశారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, జయంతి, నాయకులు ఎస్‌కే పాషా, పోతురాజు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



కనుకయ్య అధ్యక్షుడు

తరిగొప్పుల: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల, పోతారం గ్రామంలో మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పండుగ కనుకయ్య, పులి బాలయ్య, ఉపాధ్యక్షులుగా చెన్నూరి మహేందర్, బత్తుల వెంకటేష్, సుంకు అంజయ్య, ప్రధాన కార్యదర్శులుగా కొయ్యడ రాజు, కోశాధికారులుగా ఎదునూరి భూమయ్య, పాకాల సాంబయ్య, కార్యదర్శులుగా కల్వరాజు, తాళ్లపల్లి రాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎడ్ల నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బృంగి శివకుమార్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, పోషిరెడ్డి, ఇంద్రారెడ్డి, ఎండీ యాకూబ్, తలకొక్కుల రవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకుర్తి టౌన్: ఉపాధ్యాయుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత కోరారు. మంగళవారం పాలకుర్తిలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో 2024 డైరీ, నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. వీరమల్ల బాబయ్య, చిదిరాల రమేష్, తోట వెంకట్, సరస్వతి, విజయ, రాణి, శ్రీమతి, సునీత, రమేష్, సుఖేందర్, రాంప్రసాద్, బలరాం పాల్గొన్నారు.

స్పోర్ట్స్ దుస్తుల అందజేత



జఫర్‌గఢ్: కూనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాత రాజిరెడ్డి రూ.30 వేల విలువైన స్పోర్ట్స్ దుస్తులు మంగళవారం అందజేశారు. అలాగే పాఠశాలకు రూ.25 వేల విలువైన 50 కుర్చీలు బహూకరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పర్వేజ్, ఎస్‌ఎంసీ చైర్మన్‌ఎల్లాచారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బండలగట్టులో నేతి గండ దీపం



చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్ పంచాయతీ పరిధిలోని ఓం శివగంగేశ్వరి బండలగట్టు శివాలయం గుట్టపై నేతి గండ దీపాన్ని ఆలయ నిర్మాణ దాత, అర్చకుడు వేల్పుల లక్ష్మీగట్టయ్య మంగళవారం వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపంలో నూనె వాడకుండా నేతితో వెలిగిస్తామని అందుకోసం భక్తులు నెయ్యి తీసుకురావాలని తెలిపారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



సంపత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడియం

జనగామ: పట్టణ కేంద్రంలోని 30 వార్డుకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త సోమారపు ఉపేందర్(32) గుండెపోటుతో మంగళవారం మృతిచెందాడు. కాగా పార్థివ దేహానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

సంపత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కడియం

చిల్పూరు: ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన పాగాల సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. హనుమకొండలోని సంపత్‌రెడ్డి ఇంటికి వెళ్లిన కడియం మృతుడి భార్య సుజాత, కూతురు సంజనను కలిశారు. బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. చిన్నపెండ్యాల, మల్లికుదుర్ల సర్పంచ్‌లు లింగారెడ్డి, రాజిరెడ్డి, యాదగిరి ఉన్నారు.

ఛాగల్లులో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లు గ్రామానికి చెందిన మహంకాళి హరిప్రసాద్ సోమవారం మృతిచెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని సర్పంచ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల సారంగపాణి మంగళవారం పరామర్శించారు. హరిప్రసాద్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఉపసర్పంచ్ పొన్న రజితరాజేష్, కూన రాజు, అన్నెపు కుమార్, ఐలయ్య, పొన్న రాజేష్, మధుసూధన్ తదితరులు ఉన్నారు.

దాతల సహకారం అభినందనీయం

చిల్పూరు: లింగంపల్లి పంచాయతీ పరిధిలోని కొమ్ముగుట్ట వద్ద హనుమాన్ ఆలయ నిర్మాణ పూర్తికి దాతల సహకారం అభినందనీయమని హనుమాన్ భక్త మండలి నిర్వాహకుడు తుత్తురు రాజు అన్నారు. గ్రామానికి చెందిన పలువురు దాతలు మంగళవారం ఆలయ నిర్మాణం పూర్తికి విరాళాలు అందజేశారని ఆయన తెలిపారు.

లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివి



బచ్చన్నపేట: సీపీఐ మండల మాజీ కార్యదర్శి, గీతపనివారల సంఘం రాష్ట్ర నాయకుడు మల్లం లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగళంపెల్లి జనార్దన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో లక్ష్మీనారాయణ 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. లక్ష్మీనారాయణ పార్టీ అభివృద్ధికి పాటు పడుతూ నిరుపేదల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడే వారని కొనియాడారు. మండల కార్యదర్శి బంటు పాండు, నాయకులు బుట్రెడ్డి ప్రతాప్‌రెడ్డి, తమ్మిడి రమేష్, దండుగుల అయిలయ్య, రాపెల్లి శాంతయ్య, జనార్దన్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.